సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
09 మంగళవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన ఎస్పీ



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వై. రామయ్యను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సస్పెండ్ చేశారు. సొంత ప్రయోజనానికి కారు అద్దెకు తీసుకుని తాకట్టు పెట్టి యజమానిని మోసం చేసిన వ్యవహారంలో పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వై. రామయ్య (పి.సి. 856) ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న రామయ్య బద్వేలుకు చెందిన కారు యజమాని వద్ద టయోట ఇతియోస్ కారు అద్దెకు తీసుకొని, యజమాని కారు కోసం రోజూ అడుగుతున్న నేపథ్యంలో ఈ రోజు, రేపు అంటూ కట్టు కథలు చెప్పి కారు యజమానిని మోసం చేశాడు. తనకు కారు ఇవ్వకపోవడం పై యజమాని బద్వేలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణలో కానిస్టేబుల్ అద్దెకు తీసుకున్న కారును మరొకరి వద్ద తాకట్టు పెట్టినట్లు తేలింది. కానిస్టేబుల్ వ్యవహారాన్ని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తీవ్రంగా పరిగణించారు. తక్షణం సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల్లో పోలీస్ శాఖ ప్రతిష్ట దెబ్బ తినేలా వ్యవహరించిన కానిస్టేబుల్ పై క్రమశిక్షణ చర్యలతో పాటు కారు యజమాని ఫిర్యాదు పై బద్వేలు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 134/2024గా కేసు నమోదు చేసి విచారణకు ఆదేశించారు.

# కడప స్టీల్ ప్లాంట్ నిర్లక్ష్యం వైసీపీదే

### ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీ రెడ్డి

కడప, మేజర్‌న్యూస్: కడప స్టీల్ ప్లాంట్ నిర్లక్ష్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే నని టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆపార్టీ పోలి ట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసు లు రెడ్డి గృహంలో కడప నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రాన్ని ఎల్ఈడీ బోర్డు పై మీడియా సమక్షంలో వారు ప్రదర్శించారు ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బ్రహ్మణి పేరుతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 12 నుంచి 15 వందల ఎకరాల భూమిని గాలి జనార్ధన్‌రెడ్డికి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్లాంట్ నిర్మా ణ పనులు అలాగే నిలిచిపోగా



మిగతా 4 లో
















మతసామరస్యానికి ప్రతీక

## సెయింట్ ఆంటోనీస్ ఇం.మీ ఉన్నత పాఠశాల





కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో, హిందూ ముస్లిం సోదరుల మత సామరస్యానికి ప్రతీకగా, ఉగాది, రంజాన్ పండుగ ముందస్తు వేడుకలను పాఠశాలలో కరెస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మతసామరస్యానికి సమైక్యతకు, ప్రతీకగా ప్రతి సంవత్సరం అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. హిందూ, ముస్లిం సోదరులు బాయ్, బాయ్, అని ఈద్ ముబారక్ అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం చిన్నారులు తెలుగు సంప్రదాయ దుస్తులతో అందరిని అందింప జేశారు. ముస్లిం సోదరులు కూడా, తమ సాంప్రదాయ దుస్తులతో, కవాలి పాటలతో అందరిని అలరింప చేశారు. అనంతరం ముందుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. హిందూ సోదరులకు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని అందరికీ అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట ఆర్డీఓ టి. మోహన్రావు ఆధ్వర్యం లో సోమవారం ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి పాత బస్సు స్టాండ్ కూడలి వరకు అంగన్‌వాడి టీచర్స్, డ్వాక్రా మహిళలు సచివాలయం సిబ్బందితో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి, మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత దేశ పౌరుడు ఓటరుగా నమోదు కావాలని మరియు ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అంతే కాక ప్రజలకు ఓటుహక్కు వినియోగం గూర్చి అవగాహన కల్పించాలని ఓటర్లు ను కోరారు. అలాగే నూరు శాతం ఓటరు నమోదు వినియోగం వల్ల పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం పాత బస్టాండు కూడలిలో మానవహారం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రాజంపేట తహసీల్దార్ ఇంబునాదన్, మునిసిపల్ కమిషనర్, రాజంపేట, ఎస్‌విఇఇపి నోడల్ అధికారి, డి. శ్రీనివాసులు, బూత్‌లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉగాది ఆనందంగా జరుపుకోవాలి

### ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీక్రోధినామ సంవత్సరం ఉగాది పర్వదినాన ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలని ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలకు పర్వదినాలు నిదర్శన మన్నారు. హిందువులకు తొలి పర్వదినమైన ఉగాదిని ప్రతి ఏడాది ఎంతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి భారతీయ సంస్కృతిని విస్మరించరాదన్నారు. ప్రపంచ దేశాలకు సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేసిన ఘనత భారతీయుల దేనని ఆయన పేర్కొన్నారు. తీపి, పులుపు, చేదు మూడురుచుల గొప్పతనాన్ని తెలియజేసేది ఉగాది అన్నారు. మదనపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పలువురు వాలంటీర్లు రాజీనామా

ములకలచెరువు, మేజర్ న్యూస్, ములకలచెరువు మండలంలో 146 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ములకలచెరువు మండల అభివృద్ధి అధికారి పోలప్ప సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ములకలచెరువు మండలంలో 216 మంది వాలంటీర్లు ఉండగా అందులో 146 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇతర కారణాలు రిత్యా వాలంటరీ రాజీనామా చేసినట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. వాలంటరీ వద్ద ఉన్న మొబైల్, సిమ్ కార్డ్, డివైస్, ఇతర రికార్డులు ఆయా సచివాలయంలో అప్పగించినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## యన్‌డిఏ కూటమి సమావేశానికి భూపేష్‌రెడ్డి హాజరు



జమ్మలమడుగు నియోజకవర్గం బిజెపి (యన్.డీ.ఏ. కూటమి) ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి తో కలిసి ముద్దనూరు టౌన్‌లోని ఉమ్మడిశెట్టి కళ్యాణ మండపం లో నిర్వహించిన ముద్ద నూరు మండలం తెలుగు దేశం పార్టీ (యన్.డీ.ఏ.కూటమి) కార్యకర్తల సమావేశానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో కడప పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, యువత బాగుండాలంటే కడప స్టీల్ ప్లాంట్ రావాలని స్టీల్ ప్లాంట్ సాధనకై తనను పార్లమెంటుకు పంపించాలని యువత బాగుంటే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం తప్పనిసరి ఈ సైకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైంది గత 35 సంవత్సరాల నుంచి ఒకే కుటుం బాన్ని ఆశీర్వదించిన ఏమి అభివృద్ధి చేయలేదు యువకునిగా కొత్తగా రాజకీయాలకు వచ్చిన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, బాబాయ్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముద్దనూరు మండలం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ప్రతిభావంతులకు వీసీ ప్రశంసలు



కడప వైవీ యు మేజర్ న్యూస్: జాతీయ స్థాయి భూగర్భ శాస్త్ర విభాగం విద్యార్థులు ప్రతిభను చాటారు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో ఎ.జి.ఇ-24 (ఆస్పైరింగ్ జియాలజిస్ట్ ఎక్స్ట్రావాగాంజా) పేరుతో జాతీయ స్థాయి ఈవెంట్ నిర్వహిం చారు. ఇందులో యోగి వేమన విశ్వవిద్యాలయం భూగర్భ శాస్త్ర విద్యార్థులు జి.నితిన్, కె. ఎస్.ఎన్.వర ప్రసాద్,ఎం. కిరణ్ కుమార్,కె. ఇమ్మాన్యుయేల్, జి. విజయ్, ఎం. తరుణ్, ఎం. కళ్యాణ్ జియోపజిల్‌లో ప్రథమ స్థానం, జియో క్విజ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , కులసచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి అభినం దించారు. ఈ సందర్భగా భూగర్భ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె. రఘుబాబు, ఆచార్యులు వి సునిత, యన్ జయరాజు, సహఆచార్యులు డా. ఎస్ శ్రీనివాస గౌడ్, అకడమిక్ కన్సల్టెంట్ డా. ఆర్ సిద్దిరాజు, పోస్ట్ డాక్ డా. ఇ..బాలాజీ రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులను అభినందించారు.

## ఆదరణ షెల్టర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: గవర్నమెంట్ టీచర్ గైడ్ సి. మంజుల వాణి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్మంగా ఆదరణ షెల్టర్‌లో సోమవారం నిరాశ్రయులకు నా ఆరోగ్యం - నా హక్కు పై అవగాహనా కల్పిం చారు మనం పడుకునే పరుపు, దుప్పట్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారురోజు స్నానం చేసి శుభ్రంగా ఉండటం వలన చర్మ వ్యాధులు రావని అన్నారు మనం వున్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వటం వలన మన ఆరోగ్యం బాగుంటుందని సలహా ఇచ్చారు ప్రతిరోజు నోరు శభ్రపరచుకోవాలని, దుప్పట్లు, బట్టలు ఉతుక్కొని ఎండలో వేయటం వలన సూక్ష్మ జీవులు చనిపోయి మనకు రోగాలు రావని తెలిపారు. బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ విజయ బాబు మాట్లాడుతూ యెన్.సి.సి, యెన్.ఎస్.ఎస్ కాలేజీ లలో వున్నట్లే హై స్కూల్ లెవెల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉంటారని వీరెంత ప్రజలకు సహాయం చేస్తుంటారని అన్నారు గైడ్ సి .మంజుల వాణి చెప్పిన ఆరోగ్య సూత్రాలు పాటించటం వలన మన ఆరోగ్యం ను మనమే కాపాడుకు న్నట్లు అవుతుందని చెప్పారు అప్పు లేనివాడు ధనవంతుడు అనేది పథ సామెత అని, ప్రస్తుతం ఆరోగ్యం ఉన్నవాడే ధనవంతుడు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో లైబ్రరీ సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, శాంసన్ సునీల్, ఆదరణ మేనేజర్ అనూష నిరాశ్రయులు పాల్గొన్నారు

## వైసిపి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక గోపవరం పంచాయతీలోని వైసిపి దళిత నాయకులు గోసా మనోహర్ ఆధ్వర్యంలో, లింగారెడ్డి నగర్, ఒలీవియా స్కూల్ వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రా రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాటి లబ్ది గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైకాపాను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే తమను ఆదరించాలని అన్నారు. మరొకమారు తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ముఖ్య మంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పథకాలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె మోష, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆసం దస్తగిరి రెడ్డి, మార్కెట్ యార్డ్ మెంబర్ గోకుల మేరి, మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ గోసా మనోహర్, ఎంపీటీసీలు ఓబయ్య, ఎద్దుల మహేశ్వర్ రెడ్డి, భూసం రవి, వైకాపా నాయకులు కొండయ్య, వెంకట్రముడు, వేమారెడ్డితో పాటు వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ముందస్తు ఉగాది వేడుకలు



రాజంపేట మేజర్ న్యూస్ : పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు ప్రజల సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పండుగను పురస్కరించుకొని షడ్రుచు లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. తెలుగు పండగలలో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని ఆల్ ఇండియా అల్లుఅర్జున్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 42వ జన్మదినోత్సవం 21 సినీ ప్రస్థానం పూర్తిచేసుకున్న సంద ర్భంగా సోమవారం టీబీ రోడ్డు లోని విద్యార్థి ఫౌండేషన్ అనాధ శరణాలయంలో కేక్ కటింగ్ చేసి, అల్లు అర్జున్ అభిమానులు, శివాలయం సర్కిల్‌లో యాచకులకు అనాధలకు అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు. అల్లుఅర్జున్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పుష్ప-2 చిత్రం అఖండ ఘనవిజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, రవి, అజేస్, చిన్న హరి, వెంకట్, భోగాశివ, క్లైమేట్ మస్తాన్, సుమంత్, సుబ్రహ్మణ్యం, హేమంత్, దర్శన్, అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



పోరుమామిళ్ల పట్టణంలోని ముస్లిం సోదరులకు బద్వేల్ అదనపు సమన్వయ కర్త విశ్వనాథ్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పోరు మామిళ్లలో ఉన్న అన్ని మసీదులలో ఈ ఇస్తారు విందును ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్ష చేయడం ముస్లిం సోదరులకు ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు దానధర్మాలు చేయుట, విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యా లతో సుఖ శాంతులతో ఉండాలని అని తెలిపారు. కార్యక్రమంలో పోకల రామకృష్ణారెడ్డి జడ్పిటిసి దావీదు సర్పంచులు మాబు వలి దేశాయి కృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి బాల గురువురెడ్డి వసంత కొప్పరపు నారాయణ బాల గురువు రెడ్డి మాబు తదితరులు పాల్గొన్నారు.

## రే ప్రోగ్రామింగ్ అఫ్ మైండ్ పై మిట్స్‌లో అవగాహన సదస్సు



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మదనపల్లె నందు రే ప్రోగ్రామింగ్ అఫ్ మైండ్ పై సోమవారం అవగాహన సదస్సును ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ ప్రత్యుష సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన మెదడుపై పరిశోధనలు జరిగిన కొద్దీ కొత్త కొత్త విషయాలు తెలుస్తూనే ఉంటాయని,మన మెదడు గురించి మనం తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ఈ అనంత విశ్వం గురించి పూర్తిగా తెలుసుకోవడం ఎంత కష్టమో, మనిషి మెదడు గురించి తెలుసుకోవడం కూడా అంతే కష్టమన్నారు.మన మెదడు మెమరీ చిప్ లాంటిది, డేటాను నిల్వ చేసే సామర్థ్యం అపరిమితంగా ఉంటుంది.ప్రతి విషయంలోను మన ఆలోచన విధానము ముఖ్యమని, ప్రతిది పాజిటివ్‌గా థింక్ చేయాలన్నారు. ఆలోచన ప్రక్రియ ఒకరి విధి, గమ్యం హెూదాను ప్రభావితం చేస్తాయని, ప్రతి ఒక్కరు తమ మైండ్ సెట్ పాజిటివ్‌గా థింక్ చేసేలా చూసు కోవాలని ఆయన అన్నారు. మనం ఆలోచించే విధానమే మన జీవితంలో ప్రతిదాన్ని నిర్ణయిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయని, ఉదాహరణకు, తరచూ చిరాకు పడే ఒక వ్యక్తి, తాను నిరుత్సాహంగా ఉండడమే కాక, చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా నిరుత్సాహపరుస్తాడన్నారు. ఎప్పుడూ హుషారుగా పనిచేసే ఒక వ్యక్తి, తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సాహపరుస్తాడన్నారు.ప్రతి ఒక్కరు తమ భావోద్వేగాలను, ఒత్తిడిని అధిగమించి శాంతంగా జీవించ డానికి సహాయపడే ఆలోచనా విధానాన్నే ఎంచుకోవాలన్నారు. పాజిటివ్ థింకింగ్ మనల్ని మానసికంగా బలంగా చేస్తుందని, ఇబ్బందులను ఉత్సాహంతో ఎదుర్కోవడంలో మనకు సహాయపడుతుందన్నారు. అంగవైకల్యం, ఆర్థిక స్థితి గతులు, కుటుంబ వాతావరణం లాంటివి కూడా మన ఆలోచన విధానము సక్రమంగా ఉన్నప్పుడు వాటిని అధిగమించి ఉన్నత శిఖరాలను పొందవచ్చునన్నారు.ఆ కోవలో ఐఏఎస్ టాపర్ అయిన ముత్యల రాజు, చంద్రుడు మొదలైన వారు కొందరి ప్రత్యేక ప్రతిభావంతుల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

### నారా లోకేష్ సమక్షంలో

## పార్టీ కండువా కప్పుకున్న సిద్ధవటం నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలో అధికార వైకాపా పార్టీకి భారీగా గండి పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి వైకాపా టికెట్ నిరాకరించడంతో కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటూ ఎటువంటి కార్యక్రమంలో పాల్గొనకుండా సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ సుబ్బరాయుడు, దేగల వారి పల్లి వైకాపా నేత శంకర్ రెడ్డి, మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి, లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి జ్యోతి చంద్రశేఖర్, మూలపల్లి మాజీ సర్పంచ్ పాపయ్య గజ్జల రఘునాథరెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, పాలకొండయ్య యాదవ్, పార్ల రమణ, పుత్త బాబు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు భారీగా చేరారు.ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయమని తెలియజేశారని,అన్ని విధాల పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని ,జ్యోతి మాచుపల్లె వంతెన నిర్మాణంపూర్తి చేస్తామని హామీ లభించిందని, సిద్ధవటం బద్వేల్ రహదారిలో ఉన్న ఫారెస్ట్ గేటు తొలగించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని,వైకాపా ప్రభుత్వంలో మండల పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని, గ్రామ సర్పంచులకు ఎలాంటి గౌరవం లేకుండా పోయిందని, ప్రజా ప్రతినిధులకు గ్రామాల్లో వైకాపా ప్రభుత్వంలో విలువలు లేవని, అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీలో మరి కొంతమంది త్వరలో పార్టీలో చేరుతారని ఆయన అన్నారు.

## అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం...



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్8: ములకలచెరువు టిడిపి కార్యాలయంలో సోమవారం టీడీపీ మండల కన్వీనర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభ్యర్థి విషయంపై వస్తున్న దుష్ప్రచారాలు అన్ని కూడా నిరాధారమైనవే మేమంతా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి తంబళ్ళపల్లి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి విజయమే లక్ష్యంగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి వెంటనే నడుస్తున్నారు. ప్రచారానికి వెళ్ళిన ప్రతి చోట మన కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి అపూర్వ స్వాగతం లభిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి ఐదేండ్ల అరాచక పాలన తో ప్రజలు విసుగు చెంది వున్నారు. రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా తంబళ్ళపల్లిలో ఈ సారి సైకిల్ గుర్తునే తమ ఓటు అంటున్నారు. జయచంద్రారెడ్డి విజయం తథ్యం. ఆవిషయం ఓర్వలేని కొంతమంది సృష్టిస్తున్న దుష్ప్రచారాలే తప్ప అభ్యర్థి మార్పు అనేది ఎట్టి పరిస్థితుల్లో జరగదు. ఇటీవల జరిగిన మదనపల్లి సభలో అధినాయకులు నారా చంద్ర బాబు నాయుడు స్పష్టంగా చెప్పిన విషయం తెలిసినదే. అంతర్గతంగా మా పార్టీ నేతలలో అసమ్మతులు ఏమైనా ఉన్నా తప్పకుండా మేమంతా అధిష్టానం నిర్ణయం మేరకు అందరిని కలుపుకుని ముందుకు వెళతాం అని అన్నారు. తంబళ్ళపల్లి నియోజకవర్గ ప్రజలు వివేకం కలవారు, ఇటువంటి దుష్ప్రచారాలను ఎట్టి పరిస్థితులలోను నమ్మరు ఎక్కడైన కొంతమందికి అపోహలు ఉన్నా కాని వారందరికి తంబళ్ళపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున మేము చెప్పిన విషయం అభ్యర్థి మార్పుపై దుష్ప్రచారాలను నమ్మకండి అన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులం, ఎన్డీఏ కూటమి సభ్యులం, విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని దాసరిపల్లి జయచంద్రారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు అధినాయకులు చంద్రబాబు ఆశీస్సులు ఉన్నాయని అయన తప్పకుండా అత్యధిక మెజారిటీతో గెలిచి తంబళ్ళపల్లి నియోజకవర్గంలో జెండా ఎగరవేస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ రాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెన్న కృష్ణ, మండల కన్వీనర్లు పాలగిరి సిద్ద, వై జి సురేంద్ర, ఆనంద్‌రెడ్డి, నారాయణస్వామి రెడ్డి, రెడ్డప్పరెడ్డి, మాజీ మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప 'లయన్స్'కు తొమ్మిది అవార్డులు



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సభ్యులకు తొమ్మిది అవార్డులు లభించాయి. 2022-23 సంవత్సరానికిగాను సంస్థలో సభ్యత్వాన్ని పెంచడం, ప్రజలకు అవసరమైన చురుగ్గా సేవలు అందించడం, మానవ సంబంధాలు చక్కగా నిర్వహించడం తదితర అంశాలలో ఈ అవార్డులు లభించాయి. దాదాపు సంవత్సరంపాటు సంస్థ అధినేతలు ఈ అంశాలపై సరైన వ్యక్తులెవరో ఎంపిక చేసుకుంటారు. అవార్డుల ప్రధానానికి వారం రోజుల ముందు సభ్యులకు ఈ విషయం తెలియ జేస్తారు.ఇందులో భాగంగా ప్రొద్దుటూరు లయన్స్ క్లబ్ విభాగం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.రామచంద్ర ప్రకాశరావు ఆదివారం ప్రొద్దుటూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరికి అవార్డులను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య విభాగం నుంచి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి, లయన్ లేడీ కె.విజయలక్ష్మి, బోర్డు సభ్యులు కె.సంజీవరెడ్డి, డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, జోన్ చైర్మన్, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, ఉపాధ్యక్షులు గౌరీశంకర్, సహాయ కార్యదర్శి బోగాల కొండారెడ్డి, సభ్యులు కోటా సత్యనారాయణ, సుశీల్‌కు ఈ అవార్డులను అందజేశారు. ఎక్కువ మంది సభ్యులను చేర్పి సమాజ సేవలో భాగస్వామ్యం కల్పించడంతోపాటు ఎక్కువమార్లు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డులు అందజేస్తున్నామని తెలిపి ప్రత్యేకంగా అభినందించారు.

### ఎంపిటిసి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

వేంపల్లె మేజర్ న్యూస్ స్థానిక ఎంపిటిసి సభ్యుడు పద్మారెడ్డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర దీక్షతో ఉపవాసాలు పాటిస్తూ తమ భక్తిని చాటుతారని, ప్రపంచ శాంతి కోసం, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తన ఆధ్వర్యంలో స్థానిక గురుగువీధిలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో చలపతి, గంగరావు తదితరులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డిని కలిసిన తట్టి శ్రీనివాసులు రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : రామ సముద్రంలో జరిగిన వైకాపా నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సోమవారం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా తాజా రాజకీయాలపై కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన మదనపల్లి పట్టణంలో జరిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం సభ విజయవంతం కావడానికి కృషి చేసినందుకు ప్రశంసించారు. ఎంపీ మిథున్ రెడ్డి ఎంతో హుందాతనం కలిగిన నాయకుడని,ఆయన తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని తెలిపారు. త్వరలో జరుగబోవు శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. మరికొద్ది రోజుల్లో జరిగే శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### చిన్న చౌకు సిఐ నరసింహారెడ్డి

### కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కడప క్రైం మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం సాయంత్రం కడప నగరంలోని చిన్న చౌకు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ ఆదేశాల మేరకు చిన్న చౌకు సి.ఐ నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్, వై -జంక్షన్, ఓం శాంతి నగర్, ప్రకాష్ నగర్ రహదారులగుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా చిన్న చౌకు సి.ఐ నరసింహా రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు చిన్న చౌకు సి.ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చిన్నచౌకు ఎస్.ఐ రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కడప స్టీల్ ప్లాంట్ నిర్లక్ష్యం వైసీపీదే

(మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదన్నారు 2018లో తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంబాలదిన్నెలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం శంఖు స్థాపన చేశారని చెప్పారు. దాన్ని పూర్తి చేయకుండా 2019లో వైసిపి అధికా రంలోకి వచ్చాక డిసెంబర్ 23న జిందాల్ కంపెనీ పేరుతో భూమిపూజ చేసి శిలా ఫలకం వేశారని చెప్పారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావ కాశాలు కల్పిస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ ఇప్పటికి మూడు సార్లు శంఖు స్థాపన చేసి శిలా ఫలకాలతోనే సరి పెట్టడం శోచనీయమన్నారు స్టీల్ ప్లాంట్ ను పూర్తి చేయక పోవడం జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం కాదా అని ప్రశ్నించారు. మాటలకే పరిమితం తప్ప చేతల్లో చూపడం లేదని విమర్శించారు అనంతరం మాధవి రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం ఎస్.బి అంజాద్ భాషా ఆయన బంధువర్గానికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నారే తప్ప ప్రజా సమస్య లపై శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు నగరంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైందని, త్రాగునీరు లేక కడప ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టించు కోవడం లేదని దుయ్యబట్టారు జగనన్న కాలనీల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక పేదలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు గతంలో తమ ప్రభుత్వం హయాంలో మంజూరైన టిడ్కో ఇళ్లపై నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటికి సంబం ధించిన హక్కు దారులకు తాళాలు ఇస్తామని చెప్పారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అవినీతి జరిగిందని చెప్పారు ప్రస్తుతం తాను నియోజకవర్గ పరిధిలో ప్రతి గడపా తిరిగి ప్రజల సమస్యల్ని తెలుసుకుంటున్నానని చెప్పారు నగరంలో పారిశుద్ధ్యం పడకేసిందని,పాత బస్టాండ్, ఎన్ జీవో కాలనీ, మృత్యుంజయ కుంట




గుర్రాల గడ్డ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు.నగరంలో యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి అసాంఘిక శక్తులుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.డిప్యూటి సిఎం అధికార దుర్వినియోగం చేస్తూ సొంత ఆస్తులు పెంచుకుంటున్నారని విమర్శించారు కడప నగరానికి శాస్వత పరిష్కారం చూపడంలో వైఫల్యం చెందారని చెప్పారు. అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు కాలంనాటి దేవుని కడప చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ద్వజమెత్తారు. అనంతరం ప్రభుత్వ వైఫల్యాల పై మాధవి రెడ్డి తయారు చేసిన చార్జ్ షీట్‌ను ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, జిలానీ బాషా,శివ కొండారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు చేపూరి శారదమ్మ, బిజెపి ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి అనంత కేశవ, జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసు, జిల్లా కార్యదర్శి శాలివాహన, పద్మావతి భాయ్, సాంబయ్య, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినాన ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

### కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అకాంక్ష



మదనపల్లె, మేజర్‌న్యూస్ : శ్రీక్రోధి నామసంవత్సర ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని మదనపల్లె మండలం,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్షించారు. సోమవారం తన కుమారుడు పసుపులేటి శశి కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం హిందువులకు తొలి పండుగ అన్నారు.ఎంతో సాంప్రదాయంగా ఉగాది పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.భారతదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని,భిన్నత్వంలో ఏకత్వమే మన గొప్పతనమన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనను ఆదర్శంగా తీసుకొని కురువంక పంచాయతీని అభివృద్ధి చేశామని,భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# ధర్మం వైపు నిలబడ్డ ఆశీర్వదించండి వైఎస్ షర్మిల

### వైయస్ వివేకా హంతకులను జగన్ కాపాడుతున్నారు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: ధర్మం వైపు నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తనను ఎంపీగా గెలిపించాలని అని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలిలో ఆమె మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డిని చంపిన వారిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కాపాడుతున్నారని వివేకానంద రెడ్డి చంపినట్లు సాక్షాదారాలు ఉన్న కేసులో ఎలాంటి పురోగతి లేదన్నారు అవినాష్ రెడ్డి హంతకుడు తెలిసిన మళ్లీ ఆయనకే ఎంపీ టికెట్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు హంతకులను చట్టసభలకు పంపద్దని ఆమె ప్రజలను కోరారు ధర్మానికి అధర్మానికి న్యాయానికి అన్యాయానికి మధ్య యుద్ధం జరుగుతుందని ధర్మం వైపు నేను ఉన్నానని నన్ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి మాట్లాడుతూ ఆడది అంటే ఒక నారి శక్తిని మమ్మల్ని అలా పెంచారని తప్పు అంటే తప్పు అని చెప్పే మనసు మాది అని వివేకానంద రెడ్డి ని హత్య చేసి మమ్మల్ని రోడ్డుపాలు చేశారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే వైఎస్ షర్మిల మాత్రమే అని తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆమె ఉన్నారని వైయస్ సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లగుంట శ్రీరాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌కు నేనే అసలైన వారసురాలు : షర్మిల

కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : వైయస్సార్‌కు అసలైన వారసురాలు తానేనని, జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆశయాలను కొనసాగించడం లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. సోమవారం ఆమె కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ మైదుకూరు నియోజకవర్గంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదనీ ,వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ధర్మం వైపు నిలబడిన వారే అసలైన వారసులు అవుతారని ఆమె తెలియజేశారు. బస్సు యాత్రలో భాగంగా వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఆమె మాట్లాడారు. వైఎస్ పాలనతో జగన్ పాలనకు పొంతనే లేదన్నారు. భూతద్దం పెట్టి చూసినా ఆ ఆనవాళ్లు కనిపించవని, మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెప్పిందని, కాల్ రికార్డులు, గూగుల్ మ్యాప్స్, లావాదేవీలు ఉన్నట్లు పేర్కొందని గుర్తుచేశారు. అన్ని ఆధారాలున్నా అతడిని జగన్ కాపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారనీ ,ధరల స్థిరీకరణ అని చెప్పి జగన్ మోసం చేశారనీ ,వైఎస్ఆర్ హయాంలో రైతు రారాజు, ఇప్పుడు అప్పులేని రైతే లేడనీ ,పంట నష్టం జరిగితే రూపాయి కూడా పరిహారం రావడం లేదనీ, డ్రిప్ వేసుకోవడానికీ అవకాశం లేకుండా సబ్సిడీలన్నీ ఆపేశారన్నారు. సంపూర్ణ మద్య నిషేధం హామీ ఇచ్చారు కానీ ప్రభుత్వమే విక్రయిస్తోందనీ, ఇష్టారీతిన అమ్ముతూ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారనీ ,2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ హామీ ఇచ్చి మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారనీ, నాలుగున్నరేళ్లు నిద్రపోయి కేవలం 6వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారనారు.

**జగన్‌ది హత్యా రాజకీయాలు చేసే పాలన :**

సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడుతున్నారనీ, నిందితుడిగా



ఉన్న అవినాష్‌కే మళ్లీ టికెట్ ఇచ్చారనీ ,అతడు చట్టసభల్లోకి వెళ్లకూడదనే అన్యాయాన్ని ఎదిరించేందుకే ఎంపీగా పోటీచేస్తున్నానని ,న్యాయం కోసం పోరాటం ఓ వైపు హంతకులు మరో వైపు ఉన్నారని ప్రజలు ఎవరిని గెలిపిస్తారో ఆలోచించాలన్నారు.

**వివేకాను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారు : వివేకా కుమార్తె సునీత**

ఆడది అంటే నారీ శక్తి అని వివేకా కుమార్తె సునీత అన్నారు. తమను అలాగే పెంచారని చెప్పారు. షర్మిలతో కలిసి బస్సుయాత్రలో పాల్గొన్న ఆమె తప్పు అంటే తప్పు అని చెప్పే మనస్తత్వం మాది ఆని, వివేకాను ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసనీ, న్యాయం కోసం పోరాడుతున్నామని ,ఆయన్ను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారనీ, షర్మిలను ఎంపీగా చూడాలనేది వివేకా కోరికని, ప్రజలు భారీ మెజారిటీతో ఆమెను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# టిడిపి పార్టీలోనే కొనసాగుతాం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీలోకి వెళ్లిన కుమ్మరపల్లె నాయకులు తిరిగి ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి సమక్షంలో సోమవారం టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన జీరెడ్డి నారపు రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే తమకు ఎనలేని అభిమానాలు ఉన్నాయని ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు ఈ సందర్భంగా జీరెడ్డి శివశంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి నల్లదిమ్మ సీతారామిరెడ్డి, రమణారెడ్డి వారి అనుచరులు టిడిపి పార్టీలో చేరి వరదకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డి మండల టిడిపి నాయకులు టంగుటూరు మానికింది ఖాదర్ బాషా, మాజీ సర్పంచ్ లు కృష్ణారెడ్డి, ప్రతాప రెడ్డి, కొర్రపాడు సుధాకర్ రెడ్డి, కొట్టాల ఈదుల జగన్ మోహన్ రెడ్డి, శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా అక్రమ మద్యం, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం

### ఐదుగురు నిందితులు అరెస్టు

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని గూడుపల్లి క్రాస్ సమీపంలో సోమవారం సాయంత్రం కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్నారని సమాచారం అందడంతో సీఐ తమ్మిశెట్టి మధు,సెబ్ సీఐ రామ్మోహన్ తమ సిబ్బందితో దాడులు జరిపి కారులో తరలిస్తున్న సుమారు రెండు లక్షలు విలువ చేసే మద్యం,రూ 3,50,000 విలువచేసే కారు స్వాధీనం చేసుకున్నారు. మరియు పెద్దతిప్పసముద్రం మండలంలోని గొల్లపల్లి సమీపంలో 90 ఏం ఎల్ 1056 బాటిళ్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.ఈ దాడిలో ఎస్సైలు తిప్పేస్వామి, రవీంద్ర, శివకుమార్ సిబ్బంది విజయ్ కుమార్, వెంకటేష్, సిరాజ్, నరసింహులు, భార్గవ్, సెబ్ ఎస్సై వెంకటేషమ్ సిబ్బంది కిరణ్, రంగనాయక్, ఆనంద్, శిరీష, మణి పాల్గొన్నారు.



## ఇంటింటా ప్రచారంలో
# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు పట్టణంలో ఎన్నికల ప్రచరం కడప జిల్లా బద్వేల్ కలసపాడు పట్టణం లోని బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జ్యోతి ఇంటింటికి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి ప్రచారం తిరుగు తున్నప్పుడు ప్రజలు స్వచ్ఛం దంగా వచ్చి మేము మీ వెంట ఉంటాం హస్తం గుర్తుకు ఓటు వేస్తాం కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి నీ కూడా విజయ దంకా మోగిస్తాం అని కలసపాడు పట్టణ ప్రజలు ఎన్‌డివిజయ జ్యోతికి బ్రహ్మ రథం పట్టారు. నాపై ఇంత ఆదరణ చూపుతున్న ప్రజలకు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోనిలోని సంక్షేమ పథకాలను అర్హత పొందిన ప్రతి ఒక్కరికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు ప్రతి ఒక్కరూ నాపై నమ్మకం పెట్టుకొని నా వెంపటి స్వచ్ఛందంగా వచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపిస్తామని ఆమె వెంట ప్రజలు తిరగడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా మైనార్టీ అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ ఎన్ డి జ్యోతి అత్యధిక మెజార్టీ గెల్చడం ఖాయమని ఎంపీ వైఎస్ షర్మినారెడ్డి మెజార్టీతో గెలవడం ఖాయమని ప్రజలే ఈ విధంగా స్వచ్ఛందంగా రావటంలో ప్రజలలో మార్పు వచ్చిందని గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం నుండి విసుకు చెందిన ప్రజలు ఈ వైకాపా ప్రభుత్వం మాకొద్దండి బాబోయ్ వారికి వారే హస్తం గుర్తు ఉన్నా జండా భుజాన పెట్టుకొని ప్రతి ఇంటికి మేనిఫెస్టో విడుదల చేసిన పత్రాలను చూపుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం ఎండ తీవ్రతను కూడా లెక్క చేయకుండా ప్రచార కార్యక్రమంలో నిమగ్నమైన్నారు. కలసపాడు మండలం కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు. డాక్టర్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అచ్యుతరాజు, గుర్రప్ప, జకరయ్య, హుస్సేన్, వెంకటేశ్వర్లు, రవిబాబు, సుధాకర్ రెడ్డి, నరసింహరెడ్డి, గంగయ్య, నరసింహ, ప్రసన్న కుమార్, సిద్ధయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# జగన్‌కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివి
## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ బీసీ గోవింద్ రెడ్డి



సంక్షేమ, అభివృద్ధి అనేవి రెండు జగన్మోహన్‌రెడ్డికి రెండు కళ్ళుగా పరిపా లన అందిస్తున్నారని ఎమ్మెల్సీ బీసీ గోవింద్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా సోమవారం బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని పోరు మా మిళ్ల మండలం కవలకుంట్ల హరిజన వాడల గ్రామంలో ప్రజా దీవెన కార్య క్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తన మేనిఫెస్టోలో 600 హామీలిచ్చి అధికారం లోకి వచ్చాక ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసగించారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యం లో నేడు బూట కపు హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని వారి మోస పూరిత హామీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని సూచిం చారు. రాష్ట్రంలో వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షాన నిలబడ్డారని ఆయన గుర్తు చేశారు. జరగబోవు ఎన్నికలలో ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధాను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయ కర్త రమణరెడ్డి, పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఆప్కోస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద, వైస్ ఎంపీపీలు రాజశేఖర్, రంగ సముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, రవిచంద్రా రెడ్డి, పుల్లారెడ్డి, మాబు, కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు,డిసి యువసేన అధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం జగన్
## మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:- మన రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ముఖ్య మంత్రులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఆదర్శంగా నిలిచారని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు అంకాలమ్మపేట నందు ఇంటింటికీ వైకాపా ఎన్నికల ప్రచారానికి చేసిన వైఎస్ మనోహర్ రెడ్డిని వార్డ్ ఇంచార్జ కొంగనపల్లి మురళీమోహన్ స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ వైకాపు ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గురించి వివరిం చారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్నీ సంక్షేమ పథకాలు ఎవరు ప్రవేశపెట్టలేదన్నారు. సచివా లయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిన గొప్ప ఆలోచనపరుడని వారు అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి జగన్మోహన్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవి నాష్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధి సాధకులను గెలిపించుకుని మరోసారి మన పులివెందుల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచుకోవడానికి ప్రజలు దోహ దం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, జేసిఎస్ చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కోడి రమణ, భార్గవి, వైకాపా నాయకులు సంపత్, దశరథ రామిరెడ్డి, ప్రదీప్‌కుమార్ రెడ్డి, పసుపులేటి రవికుమార్, పద్మనాభ రెడ్డి,డేనియల్, సోపాల వీర, రత్నం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు ఉగాది సంబరాలు



వేంపల్లె మేజర్ న్యూస్ స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు ఉగాది సంబరాలు జరుపు కున్నారు. సోమవారం ఆ పాఠశాల ఆవ రణంలో విధ్యార్థులు నృత్య ప్రదర్శ నలు చేశారు. పాఠశాల కర స్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి సంప్ర దాయ పద్ధతిలో ఉగాది పచ్చడి తయారు చేసి పిల్లలకు పంచిపెట్టారు. ప్రతి ఒక్కరూ శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది పండుగను సంతోషంగా జరుపు కోవాలని కోరారు. షడు చుల సమ్మేళనం సంబరాల సూర్యో దయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిలగానంతో పాటు వచ్చేది తెలుగు వారి పండుగ ఉగాది అని అన్నారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సరం శుభాకాంక్షలు



వీరబల్లి, మేజర్ న్యూస్ వీరబల్లి మండలంలో మట్టి గ్రామం సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి మండల ప్రజలకు, టిడిపి కోసం అన్నివేళలా పార్టీకి అండగా తోడుగా ఉండే నాయకులకు కార్యకర్తలకు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు వారికి కొత్త సంవత్సరంలో మండలం లోని ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆరోగ్యాలతో ఉండాలనీ, 2024వ సంవత్సరంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా చేసుకోవాలన్నారు.

# టీడీపి అభ్యర్థి వరద ఎన్నికల ప్రచారం



27వ వార్డులో టీడీపి అభ్యర్థి వరద ఎన్నికల ప్రచారం ప్రొద్దు టూరు మేజర్ న్యూస్ స్థానిక మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు నందు ఉమ్మడి పార్టీలు బలపరిచిన టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సోమవారం ఉదయం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. 27వ వార్డు టీడీ పీ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరదకు ఇక్కడి స్థానిక నాయ కులు గజమాల వేసి సన్మానం చేయగా, కార్యకర్తలు, వార్డు ప్రజలు పూల మాలలు వేసి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి వరద ఇం టింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన తనను అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని వర్డులోని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్ ముక్తి యార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కౌన్సిలర్‌లు వంగనూరు మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచిన షాజహాన్ బాషా
## హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ప్రచారంలో జోరు పెంచారు.ప్రచారానికి వచ్చిన వేళ ఆయనకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్నారు. సోమవారం పట్టణంలోని మూడో వార్డు పరిధిలోని రామారావు కాలనీ, గౌతమి నగర్ నందు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వైకాపా పాలనలో మదన పల్లి అభివృద్ధి కుంటుపడిందన్నారు. మదనపల్లి మున్సి పాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో రోడ్లు దుర్భరంగా మారా యన్నారు. వారి అరాచక పాలనతో ప్రజలు అన్ని విధాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో ఏపీలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరిస్తారని, ప్రజల కష్టాలను తీరుస్తారని ఆయన తెలిపారు. తనకు అవకాశం కల్పిస్తే మదనపల్లి పట్టణ రూపురేఖలు మారుస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. త్వరలో జరుగబోవు శాసన సభ, లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లెరెడ్డి ప్రసాద్, సీనియర్ నాయకులు రామిశెట్టి నీలకంఠ,ద్యాన్స్ రెడ్డెప్ప, కమలామర్రి కృష్ణ, బి.శ్రీరాములు, నాగూర్‌వల్లి, బాలమాలి శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలు కొనసా గాలంటే జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి పాలన తప్పనిసరని జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించు కోవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. సోమవారం మున్సిపాలిటీ 10 పరిధిలోని లక్ష్మీపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మ రంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా మాట్లా డుతూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామంటూ కాంట్రాక్టర్ల జేబులు నింపిన ప్రభుత్వాలను కూలదోసి ప్రజా సంక్షేమానికి పట్టం కట్టి దేశంలో ఎక్కడా లేని ప్రజా సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడని అన్నారు. కల్ల బోల్లి మాటలు చెప్పే టిడిపి నేతలు ఏరోజు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ సంక్షేమం అంటే అరకొరా పథకాలతో తనదైన శైలిలో ముందుకు సాగిన జగన్ ప్రజల హృదయాల్లో నిలిచాడని పేర్కొన్నారు.పట్టణ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు చర్యలు తీసుకోని టిడిపి ప్రభుత్వం వంతెన లు భవనాలు నిర్మించామని చెబుతూ దానినే అభివృద్ధిగా చూపిస్తూ సుదీర్ఘకాలం ప్రజలను మోసగించారని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ జి. కేశవరెడ్డి మున్సిపల్ కన్వీనర్యద్దారెడ్డి బాలముని రెడ్డి అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు చేన్న కృష్ణారెడ్డి రాంబాబు నాగేశ్వరరావు కౌన్సిలర్ లక్ష్మీదేవి నరసింహ ముంతాజ్ బేగం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామం, ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ నందు ఉగాది సంబరాలు



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్: పండుగ పర్వదినాలు ఉగాది, రంజాన్, శ్రీరామ నవమిని పురస్కరించుకొని శిల్పారామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం శిల్పారామం ఏఓ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకొని సాయంత్రం 5 గంటలకు పంచాంగ శ్రవణం. 6 గంటల నుంచి పులివెందుల మహేష్ యస్. కె. ఫిల్మ్ స్టూడియో వారి చిన్నారులచే డ్యాన్స్ మాస్టర్ శర్వన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు.బుధవారం శ్రీ రామ నవమిని పురస్కరించుకొని సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి డ్యాన్స్ మాస్టర్ సూర్య ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పులివెందుల పట్టణంలోని డా వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ నందు మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకొని సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమాల ను జయప్రదం చేయవలసినదిగా అయన కోరారు.

## రంజాన్ తోఫా వితరణ



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని నిరుపేద 120 ముస్లిం కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఎస్.కె సలీం ఆధ్వర్యంలో 120 కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు సలీం తెలిపారు ముఖ్యంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక నిత్యవసర సరుకులు వారికి అందజేస్తున్నామని తెలిపారు ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలో పేద ముస్లింలకు అల్లా దయతో వారందరికీ పలు రకాల సరుకులను 120 కుటుంబాలకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీం, షేక్ ఖలీల్, షేక్ నిజాం తోపాటు పేద ముస్లింలు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు పట్టణంలోని రెడ్ వుడ్ పార్కు నందు మార్నింగ్ వాక్‌లో పాల్గొని క్రీడాకారులతో పాటు సెటిల్ అనంతరం మరో మారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రిగా చేసుకొని తనకు ఎమ్మెల్యే గా ఐదవ సారి గెలిపించాలని వారు క్రీడాకారులను కోరారు ముఖ్యంగా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని రాజంపేట పార్లమెంట్ సభ్యునిగా మిథున్ రెడ్డిని ఎమ్మెల్యేగా తనకు మరొక మరో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధ్వజ రెడ్డి, అడ్వకేట్ సురేష్, ఉప సర్పంచ్ తోట శివ సాయి, సుధాకర్ రాజు, రమేష్, హరికృష్ణ రెడ్డి, మహేష్ రెడ్డి, రాజగోపాల్, శంకరయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రాజు, డాక్టర్ భాస్కర్ రాజు, డాక్టర్ రత్నం, శ్రీనివాస్, రమేష్, మని, అడ్వకేట్ మధు, కనకాద్రి, విక్టరీ నరసింహారెడ్డి, గోల్డ్ మర్చంట్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నలంద స్కూల్ విద్యార్థినికి అవార్డు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం శ్రీ నలంద స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డు కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా భాకరాపేట కు చెందిన వంకర సుబ్బయ్య కుమార్తె రెండవ తరగతి చదువుతున్న వంకర నిహారికాకు మండల ఫారెస్ట్ అధికారిని బి కళావతి చేతుల మీదుగా కాలిగ్రఫీ విభాగంలో (హ్యాండ్ రైటింగ్)లో మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేశారు.

## ట్రాన్స్ జెండర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి

### ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మదనపల్లె పట్టణం,పుంగనూరు రోడ్డు నందు గంగమ్మ గుడి దగ్గర గల ట్రాన్స్ జెండర్స్ కాలనీకి సోమవారం రాయచోటి మరియు అన్నమయ్య జిల్లా వృద్దులు,దివ్యాంగులు మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్,సూపరింటెండెంట్ శ్రీకాంత్,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి విచ్చేయగా ట్రాన్స్ జెండర్స్ అందరూ ఆప్యాయంగా ఆహ్వానించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యం.ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మనకు త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని దానిపై అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ, మీతో పాటు మీ తోటివారందరు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం మీ బాధ్యత అన్నారు. అనంతరం కృష్ణ కిషోర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. దానిలో భాగంగా ఇక్కడికి వచ్చామని తెలుపుతూ 2017లో ట్రాన్స్ జెండర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చిందనీ, ప్రజాస్వామ్యంలో ట్రాన్స్ జెండర్స్ కూడా ముఖ్య పాత్ర వహిస్తారనీ,మీమీద ఉన్న సామాజిక కళంకం పోవాలంటే మనదేశంలో జరగబోయే అసెంబ్లీ, శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ కిషోర్,సూపరింటెండెంట్ శ్రీకాంత్,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి, సుజాతమ్మ నాయక్, చెన్నమ్మ నాయక్, షకీరా, సుమ, లైల, హసీనా, సైరా, రాణి ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## చెన్నముక్కపల్లిలో వైకాపా నాయకులు పుట్టా సమక్షంలో తెదేపా లో చేరిక



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లి గ్రామానికి చెందిన తవ్వా ఓబుల్ రెడ్డి , మల్లేష్, పెద్ద గంగన్న, గంగాధర్ నాయుడు తో పాటు వారి అనుచర వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు సుమారు 45 కుటుంబాలు వారు మైదుకూరు నియోజవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు..నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానని కష్టపడిన వారిని ఎప్పుడు గుర్తుఃచుకుంటానని. ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇంచార్జి పందిటి మల్హోత్రా, బిజెపి ఇన్‌చార్జి ఎం.సుబ్బరాయుడు, బాలకొండారెడ్డి, మాజీ జడ్పిటిసి గోవిందరెడ్డి, వెంకటరామిరెడ్డి,ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులుచంద్రబాబు రెడ్డి, ముత్తూరు రమణ, నరసింహులు, గోవింద సుబ్బయ్య, జానకి రామ్ పిచ్చినాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా చైర్మన్‌గా పోతుగుంట



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేటకు లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా చైర్మన్ గా పోతుగుంట రమేష్ నాయుడు, ఉత్తమ రీజన్ చైర్మన్‌గా షేక్ అబ్దుల్లా అవార్డులు అందుకున్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారికి ఆదివారం ప్రొద్దుటూరులో జరిగిన లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ చంద్రప్రకాష్ రావు అవార్డ్స్ ఫంక్షన్‌లో రాజంపేటకు చెందిన పోతు గుంట రమేష్ నాయుడుకు ఉత్తమ జిల్లా చైర్మన్ అవార్డు అందజేశారు. అలాగే ఉత్తమ రీజన్ చైర్మన్గా షేక్ అబ్దుల్లా అవార్డు అందుకున్నారు. ఉత్తమ ప్రెసిడెంట్ గా వై సుబ్రమణ్యం రాజు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే మొత్తం 316 లయన్స్ జిల్లాలో ఎక్కువ సేవా కార్యక్రమాలు నిరంతరం చేసిన కారణంగా ఈ అవార్డులు వచ్చినందుకు క్లబ్ సభ్యులు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ మేము ముందు ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## భాను బినీ సన్మానించిన వెంగమాంబ పాఠశాల యాజమాన్యం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని పి. భాను బీ జనవరి 2024 లో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ గుర్రం పుల్లపునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్ ముమ్మడిరెడ్డి నాగలింగేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ గుర్రం దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంస్కృతికి ప్రతిరూపం రాష్ట్రగీతం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్ న్యూస్: శంకరంబాడి సుందరాచారి రాసిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ 'మన రాష్ట్ర గీతం మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపమని, తెలుగు నాట ఉన్న ప్రముఖమైన నదులను, సంస్కృతి సాహిత్యాలను, చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులను గీతంలో ఆయన స్మరించారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. శంకరంబాడి సుందరాచారి 47వ వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో సమావేశాన్ని నిర్వహించారు. మొదట సుందరాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ శంకరంబాడి గొప్ప పద్య కవి అని,ఆయనకు తేటగీతి పద్యంఅంటేచాలాఇష్టమని ,దాదాపు ఆయన రచనలు అన్నీ తేటగీతి పద్యాలలోనే రాశారని అన్నారు. ఆయన సుందర రామాయణం, సుందర భాగవతం, శ్రీనివాస శతకం మొదలైన కావ్యాలు, శతకాలు రాశారని, గాంధీ గారు చనిపోయినప్పుడు ఆవేదనతో బలిదానం అనే కావ్యాన్ని రాశారని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి మాట్లాడుతూ సుందరాచారి రాసిన మన రాష్ట్ర గీతాన్ని టంగుటూరి సూర్య కుమారి అద్భుతంగా పాడారని అన్నారు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతి పట్టణం లో సుందరాచారి జ్ఞాపకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఆయనకు ప్రసన్న కవి, భావకవి అనే బిరుదులు ఉన్నాయని అన్నారు. కార్యక్రమం లో మందల మురళి, ప్రకాశం, బాల ఓబయ్య, మోతుకూరి పుల్లయ్యలుపాల్గొన్నారు

# ఎండ తీవ్రత బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లావ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి
పశువులకు నీరు, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలి
అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 101 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎండ తీవ్రత బారినపడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో చలి వేంద్రాల ద్వారా తాగు నీరు, ప్రాథమిక చికిత్స వంటి చర్యలను సత్వరం అమలు పర్చాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో వడగాల్పులు, ఎండ తీవ్రత పరిరక్షణకు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, పంచాయితీలలోని ముఖ్య కూడలి ప్రదేశాల్లో చలువ పందిళ్ళు, చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని జిల్లాలోని పశువులకు నీరు, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు., వేసవిలో పశువులకు వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనులపై అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ నుండి జూన్ మాసం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండవచ్చున్న డిజాస్టర్ మేనేజ్మెంట్ సూచనల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. అధికంగా కార్మికులు, కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా, పారిశుద్ధ్యం ద్వారా తాగు నీటి వనరులను పరీక్షించి ఎవరికి ఇబ్బంది కలగకుండా త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వ్యవసాయ ఉద్యాన పనులను ఉదయం సమయంలో పూర్తి చేసుకునేలా కూలీలు, రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని ప్రతి ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో నీటి సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్లు పబ్లిక్ ప్రదేశాలలో చలి వేంద్రాలను, వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే అగ్నిమాపక శాఖ 101 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని, వేసవిలో అధిక ఉష్ణోగ్రతకు ఏర్పడే విద్యుత్ సమస్యలపై తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందుకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితిపై ప్రతిరోజూ తగు పర్యవేక్షణ చేయాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన గ్రామాలు, మండలాల వివరాలను సమర్పించాలని భూగర్భ జల శాఖ అధికారులకు సూచించారు. .ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, డ్వామా, వైద్య ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, సమాచార శాఖ, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధకం,పరిశ్రమలు, మైన్స్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైయస్సార్ బిడ్డను మీ ఆడ బిడ్డను ఆశీర్వదించండి..!

## ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



ఖాజీపేట మేజర్‌న్యూస్: వైయస్సార్ బిడ్డ అయిన నన్ను మీ ఆడ బిడ్డగా ఆదరించి వచ్చే ఎన్నికల్లో మీరు ఆశీర్వదించి ఓట్లేసి గెలిపించాలని ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. సోమవారం ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో షర్మిల మాట్లాడుతూ కడప ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానన్నారు. మీ ఆడ బిడ్డగా, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డగా ఆయన ఆశయ సాధనకు పోటీ చేయడం జరుగుతోందన్నారు. అందరూ ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.జగన్ వైఎస్సార్ వారసుడు కానే కాదని ఆమె అన్నారు. వైఎస్సార్ పాలన కు జగన్ పాలన కు పొంతనే లేదన్నారు.జగన్ పాలన హత్యా రాజకీయాలు చేసే పాలన అని విమర్శించారు. సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడుతున్న పాలన ఇది అన్నారు. సిబిఐ అవినాశ్ రెడ్డిని నిందితుడు అని పేర్కొన్నా అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నాడన్నారు. జగన్ వైఎస్సార్ వారసుడుగా ఆయన ఆశయాలు నిలబెడతారు అనుకున్నారు. నాతో పాటు రాష్ట్ర ప్రజలు నమ్మారు. ప్రజలు ఆలోచన చేయాలన్నారు. జగన్ పాలన హత్యా రాజకీయాలు సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడడం. వివేకా కేసులో నిందితుడు గా ఉన్న అవినాష్ రెడ్డి కే మళ్ళీ సీటు ఇచ్చారు. నిందితుడు అవినాష్ రెడ్డి చట్టసభలకు మళ్ళీ వెళ్ళకూడదు. అన్యాయాన్ని ఎదిరించ డానికి నేను ఎంపీగా పోటీ చేస్తున్నా న్యాయం కోసం పోరాటం ఒకవైపు...హంతకులు ఒక వైపు న్యాయం ధర్మం ఒక వైపు...అధర్మం,హంతకులు ఒకవైపు ప్రజలు ఎవరిని గెలిపిస్తారో ఆలోచన చేయాలని ఆమె కోరారు. వైఎస్సార్ బిడ్డను గెలిపించాలని కోరుకుంటున్న, వైఎస్సార్ లెక్క ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి,మైదుకూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్లికార్జున రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## జె బీఎన్‌పి నేత దాసరి రవిశంకర్



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రవిశంకర్ సింహాద్రిపురం మండలం పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే వైఎస్సార్ సీపీ దుష్ట పాలన నుండి విముక్తి పొందాలని కోరారు తమ పార్టీ టార్చిలైట్ గుర్తు పై ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా హిందూవులకు ఉగాది, ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## మానవత అధ్యక్షుడు చల్లా బాలాజీ



వేంపల్లె మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ అన్ని వర్గాల ప్రజలకు శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షించారు. అలాగే సకల వృత్తుల వారు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని కోరారు. కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలన్నారు.

# ఎన్నికల నిబంధనలతో మద్యం ప్రియులకు చిక్కులు...!



బద్వేలు మేజర్ న్యూస్: విషాన్ని కూడా అమృతంగా భ్రమింపచేసి అమ్మి సొమ్ము చేసుకోవడమే ప్రభుత్వాల ఆర్థిక కిటుకు మద్యం బాటిల్లపై మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూ చట్టబద్ధమైన హెచ్చరికను ముద్రించి చేతులు దులుపుకుంటూ మరోవైపు అదే మద్యాన్ని అమ్మి జేబులు నింపుకోవడం ఆధునిక పరిపాలన పద్ధతిలో ఒక భాగం అయిపోయింది ఇంకా చెప్పాలంటే మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన రాబడిని తాము సంక్షేమ పథకాల కోసం వినియోగిస్తున్నామని నిసిగ్గుగా చెప్పుకునే నేతలు రాజ్యాంగ ఆదేశిక సూత్రాలను మర్చిపోయారు.ప్రస్తుతం మన నేతలు మరో అడుగు ముందుకు వేసి తామే మద్యాన్ని ఉత్పత్తి చేస్తూ అమ్మకాల వివరాలు తెలియకుండా డిజిటల్ పేమెంట్ పద్ధతికి స్వస్తి పలికి నగదు రూపంలో లావా దేవీలు నిర్వహిస్తూ కోట్లు దండుకుంటున్నారు ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకొని చివాట్లు పెట్టే వరకు మద్యం అమ్మకాలు అన్ని నగదు రూపంలోనే జరిగాయి అంటే మత్తు డబ్బు నేతల జోబులు నింపుతుందని ఇందుకు సంబంధించి లెక్క పక్క లేకుండా యదేచ్ఛగా దొరికినంత సొమ్ము దండుకున్నారని వేరే చెప్పనవసరం లేదు అడుగడుగునా నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నాసిరకం మద్యంతో మందుబాబుల జీవితాలతో చెలగాట మాడుతున్న నేతలకు కాసుల గలగల తప్ప గాల్లో కలుస్తున్న ప్రాణాలు గురించి లెక్కించే తీరిక లేకుండా పోయింది. ఏతవాత మూడు పువ్వులు ఆరు కాయ లుగా నేతలకు లాభాలు తెచ్చి పెడుతున్న మద్యం అమ్మకాలపై ఎన్నికల కోడ్ ప్రభావం కొత్తగా ఏర్పడిన నిబంధనలు ఎన్నికలలో మద్యం ప్రభావాన్ని తగ్గించే దిశగా ఎన్నికల కమిషన్ చేపట్టిన కొత్త నిబంధనలు యదేచ్ఛగా మద్యానికి అలవాటు పడిన మందు బాబులకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టాయి.ప్రభుత్వం మద్యం దుకాణాలు రాత్రి 9 గంటల వరకు ఆ తరువాత 11 గంటల వరకు బార్లను నిర్వహిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలు వేలాది కోట్ల రూపాయలను ప్రభుత్వానికి ఆదాయంగా సమకూర్చి పెట్టాయి ప్రస్తుతం కొత్తగా దారి చేయ బద్ద నిబంధనల ప్రకారం మద్యం షాపుల నిర్వహణ సమయాన్ని ప్రక్కనపెట్టి రోజువారి ఆదాయాన్ని సగటున లెక్కించి అంతమేరకు మాత్రమే మద్యం అమ్మకాలు చేయాలని ఎన్నికల కమిషన్ కొరడా జలుపించడంతో సంవత్సరాలుగా తాగుడుకు అల వాటు పడ్డ బడుగు జీవుల పాలిట పిడుగుపాటు అయింది కొనుగోలు సామర్థ్యం కలిగిన ఖరీదైన మద్యం ప్రియులు బార్లలో మద్యాన్ని కొనుగోలు చేస్తూ ఆంక్షలు ఉచ్చులో చిక్కకుండా ఆనందిస్తుంటే తక్కువ ధర కలిగిన చీప్ లిక్కర్ మద్యస్థమైన బ్రాండ్లను వినియోగించే పేద మధ్యతరగతి మద్యం ప్రియులు మాత్రం బార్ల ధరల భారాన్ని భరించ లేక మతమతమవుతున్నారు. పోనీ ఉదయాన్నే మద్యాన్ని కొనుగోలు చేసి తమకు బుద్ధి పుట్టినప్పుడు సేవించాలను కునే వినియోగదారులు ప్రభుత్వం మద్యం దుకాణం నుండి క్వాటర్ కు మించి కొనుగోలు చేయలేకపోవడం ఒకవేళ కొనుగోలు చేసిన రెండు క్వార్టర్లకు మించి మద్యం తీసుకొని ఇంటికి వెళదామంటే పోలీసుల తనిఖీలలో పట్టుబడితే అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుందని మద్యం ప్రియులు వాపోతున్నారు మరికొందరైతే ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు తమ ధనమానప్రాణాలను వెచ్చించి పాటుపడుతున్న ప్రభుత్వం ఏమాత్రం కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా కొత్త నిబంధనలతో మద్యం షాపుల వద్ద మందుబాబులు తరచూ ఘర్షణ పడుతుండడం ఇటీవల కనిపిస్తుంది రాత్రి 8 గంటలకే షాపులు మూసేస్తూ ఉండడంవల్ల ఇదేమిటని దుకాణదారులను నిలదీస్తున్నారు ఈ అంశంపై అప్కారి శాఖ తగిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తే మందుబాబులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది

## షాజహాన్ బాషాకు బ్రహ్మరథం పట్టిన చిప్పిలి ప్రజలు



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాకు చిప్పిలి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.టిడిపి యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో 1101 టెంకాయలతో రూపొందించిన ప్రత్యేక హారంతో జహాకు అపూర్వ స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా నాయకులు శ్రీరామ రామాంజనేయులు, టిడిపి బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, ఆర్.జె.వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్, జంగాల వెంకటరమణ ఇతర నాయకులతో కలిసి నిర్వహించిన రోడ్ షోకు పూల వర్షం కురిపించి జననీరాజనం పలికారు.ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు,జనం మెచ్చిన నాయకుడుగా షాజహాన్ బాషా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.గతంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,ప్రస్తుతం కూటమి అభ్యర్థిగా బరిలో నిలవడం శుభసూచకమన్నారు..ఈ కార్యక్రమంలో చెంద్రాయుడు, బెల్లె రెడ్డి ప్రసాద్, వరప్రసాద్, వెంకటరమణ, బండి అమర, బీదం శివకుమార్, బీదం గంగిరెడ్డి, ఎం.వెంకటరమణ, గంగులు, ఖాదర్, బావా జాన్, బేగ్,చంద్రప్ప,సిద్ధప్ప,శేఖర్,శంకర,జివి నాయుడు, ఈశ్వర్, వేణు, మధు, మోహన్, బెల్లం కిట్ట, విష్ణు, గ్యాస్ శీనా, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ పుణ్యకార్యం : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి మేజర్‌న్యూస్ : ఇఫ్తార్ పుణ్య కార్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం పాత రాయచోటిలో 32,33 వార్డు కౌన్సిలర్లు గువ్వల లక్ష్మీదేవి, నేలపాటి జ్యోష్ణ, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జి బాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు నేలపాటి అన్నయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.మదిన తుల్లా అన్సర్ మసీదులో ముస్లిం సోదరులుతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,షబ్బీర్, సుగవాసి శ్యామ్, బిసి సెల్ విజయ భాస్కర్, కొత్తిమీర ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, యువజన విభాగపు పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, జిల్లా వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి విక్కీ దేవేంద్ర కుమార్, అజ్మతుల్లా ఖాన్, అశోక్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,జగన్, రెడ్డి ఆంజనేయులు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుగువాసికి మద్దతు తెలిపిన పోతుగుంట



రాజంపేట, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి రాజంపేట తెలుగుదేశం అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యంకు బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు మద్దతు తెలిపారు. సోమవారం రాజంపేట ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం రాజంపేటలోని పోతుగుంట రమేష్ నాయుడు స్వగృహానికి విచ్చేసి ఆయన మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ సర్కార్ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని అన్నారు. కావాల్సిందల్లా కార్యకర్తలు ఈ నెల రోజులు కలిసికట్టుగా పనిచేసి మనం గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చేయబోవు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడమే మన ముందున్న లక్ష్యంమన్నారు. జగన్ పాలనలో ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలందరూ విసిగిపోయారని ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేరని ఎన్నికల ముందర జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి నెరవేర్చక పోగా నిస్సిగ్గుగా ప్రజల మధ్యలోకి వచ్చి మళ్ళీ పచ్చి అబద్దాలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టీ హరిప్రసాద్, పి మస్తానయ్య, జీకే నాగరాజు, సూర్య చంద్ర,ప్రవీణ్ కుమార్, పత్తిపాటి నవీన్ కుమార్, పి నాగేశ్వరరావు, పి .పాపయ్య, డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, లయన్స్ క్లబ్ నాయకులు ఎం రామకృష్ణ నాయుడు, ఆర్య వెంకటసుబ్బయ్య, మద్దిపట్ల మారుతి రామకృష్ణ నాయుడు, టి .లక్ష్మీనారాయణ, గీతాంజలి వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షులు వెంకట నరసయ్య నాయుడు, మాజీ మండలాధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్ నాయుడు, పోతుకుంట నాగేశ్వరావు, మిరియాల సుజాత తదితర బిజెపి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు దేశానికి పతనం తప్పదు

### కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీకి పతనం తప్పదని, ఎన్డీయే కూటమికి ఓటమి తప్పదని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు సోమవారం ఆయన 16,17, డివిజన్లలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు వాపును చూసి బలుపు అనుకొంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు 14 సంవత్సరాలు అధికారం ఇచ్చారని అయితే అభివృద్ధి చేయక పోగా రాష్ట్రాన్ని దివాలా తీయించారని చెప్పారు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశాడని చెప్పారు గత టిడిపి 5 ఏళ్ళ పాలనలో అవినీతి, అరాచకాలు ఎక్కువ కావడంతో ప్రజలు 2019లో బుద్ధి చెప్పి ఇంటికి పంపారని అన్నారు తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులం, మతం, వర్గం, ప్రాంతం చూడకుండా అన్ని వర్గాలకు మేలు చేశాడని చెప్పారు తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ పరిధిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు పేదలకు ఇళ్లు, అవ్వా తాతలకు పెన్షన్ లు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత లాంటి అనేక పథకాలను వాలంటీర్లు ద్వారా పేదల గడపకు చేర్చడం జరిగిందని చెప్పారు. ఏ గడపకు వెళ్లినా మంచి స్పందన కనిపిస్తోందని అన్నారు మరో సారి తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని




అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి,16 డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీదేవి,17వ డివిజన్ గుత్తి రెడ్డి చంద్ర హాస రెడ్డి, నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి,18 వార్డు గుత్తి రెడ్డి లక్ష్మీ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి,శేషారెడ్డి,మట్లి శ్రీనివాసులురెడ్డి,మట్లి జగన్ మోహన్ రెడ్డి,జిలాన్, శ్రీరాములు, ఖాదర్ భీ, మామిళ్ళ పల్లె లక్కి రెడ్డి ఓబుల్ రెడ్డి, మహిళా మండలి కార్యదర్శి తలారి జ్యోతి, చంద్రన్, గోపి, బండి రమణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటింటి ప్రచారంలో బొజ్జ రోషన్న

కాశినాయన మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గ కాశీనాయన మండలం కోడిగుడ్లపాడు పంచాయతీ కొండ్రాజ్‌పల్లె పంచాయతీలో, ఇంటింటి ప్రచారంలో భాగంగా కాశి నాయన మండలంలోని “బసన పల్లె, ఆనంవారి పల్లె గ్రామంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని బద్వేలు నియోజకవర్గ ఉమ్మడి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి “బొజ్జ రోషన్న కోరారు. కార్యక్రమంలో కాశినాయన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా ఉపాధ్య క్షులు మురుకుటి గురువి రెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షులు పంగా రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విజయకుమార్ రెడ్డి, నాగిరెడ్డి, చిన్నపురెడ్డి,నర్సిరెడ్డి, భయపరెడ్డి, మహానంద రెడ్డి,లక్ష్మిరెడ్డి,కొండా దుగ్గిరెడ్డి, బసిరెడ్డి రవీందర్ రెడ్డి, నరసాపురం సర్పంచ్ చిన్నకాజావలి, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, దిన్నెపు కృష్ణారెడ్డి, పోల్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, బయపరెడ్డి, గురు కృష్ణారెడ్డి, గురువు రెడ్డి, పెద్ద నారాయణ, శ్రీకాంత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, రోహిత్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,బిజీ వేముల నారాయణరెడ్డి, వెన్నపూస పెద్ద గురువి



రెడ్డి, బాషా, యాదవ్, శీలం పెద్ద బాలిరెడ్డి, కర్నాటి రామచంద్రారెడ్డి, దొల్లు నారాయణ,రామసుబ్బారెడ్డి, జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జయరాం రెడ్డి, సిద్ధారెడ్డి, తిరుపాలయ్యా, గురువిరెడ్డి,అక్కి రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, బి నరసింహారెడ్డి, కుమారి శ్రీనివాస్, వెంకటసుబ్బయ్యా, నారాయణ, జి. శ్రీను, సోమిరెడ్డి, బాలయ్యా, మాధవ్, అశోక్ పాల్గొన్నారు.

